GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035

Mob : 9393929595

HAPPY Independence DAY


# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

సోమవారం 06-04-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## 'రవాణా' శాఖ ఖజానా గలగల



జిల్లా రవాణా శాఖకు ఆశించిన రీతిలోనే ముగిసిన ఆర్థిక సంవత్సరంలోనూ ఖజానా గలగలలాడింది. రవాణా శాఖకు రూ 36.06 కోట్లు ఆదాయం వచ్చింది. ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలు అమ్మకాలు పెరగడంతో రవాణా శాఖ ఆదాయం పెరగకపోయినా గడిచిన సంవత్సరాల్లో వచ్చిన ఆదాయం ఈసారి కూడా సమకూరిందని చెప్పుకోవచ్చు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో రూ.33.08 కోట్లు ఆదాయం లభించింది. 2023- 24 ఆర్థిక సంవత్సరంలో రూ.37.70 కోట్లు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యం రూ.44.08 కోట్లు ఉండగా ఆదాయం రూ.37.05 కోట్లు సమకూరింది. గడిచిన 2025-26 ఆర్థిక సంవత్సరం లక్ష్యం రూ 45.96 కోట్లుగా పెంచినప్పటికీ 78.46 శాతంగా ఆదాయం రూ 36.06 కోట్లు వచ్చింది. ఇందులో త్రైమాసిక ట్యాక్స్ రూపంలో లక్ష్యం రూ 8.28 కోట్లుకు రూ 7.12 కోట్ల ఆదాయం సమకూరింది. లైఫ్ ట్యాక్స్ లక్ష్యం రూ 27.48 కోట్లు కాగా రూ 20.75 కోట్లు, సర్వీస్ ఫీజుల లక్ష్యం రూ.1.68 కోట్లుగా రూ 1.79 కోట్లు లభించింది. గ్రీన్‌ట్యాక్స్ లక్ష్యం రూ 6 లక్షలు కాగా రూ 61 లక్షల ఆదాయం వచ్చింది. జరిమానాల ద్వారా రూ 1.8 కోట్లు లభించాయి.

# ప్రేమ పేరుతో వంచన..

**పెండ్లి చేసుకుని మొదటి రాత్రి స్నేహితులతో కలిసి లైంగికదాడి**
**అంతకుముందు కూడా మత్తుమందు ఇచ్చి దారుణం..**
**బాధిత యువతి ఫిర్యాదు.. నిందితుడి కోసం పోలీసుల గాలింపు**



బేగంపేట్, ఏప్రిల్ 5: ప్రేమ పేరుతో ఓ యువతిని నమ్మించి మోసంచేసి వివాహం చేసుకున్నాడుడ ఆ తర్వాత తన స్నేహితులతో కలిసి మొదటి రాత్రే సదరు యువతిపై లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనకు సంబంధించి తొలుత కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో జీరో ఎఫ్‌ఐఆర్ నమోదుకాగా తదుపరి కేసు విచారణ నిమిత్తం బేగంపేట్ పోలీసుస్టేషన్‌కు బదిలీ అయింది. ఇన్‌స్పెక్టర్ సైదులు వివరాల ప్రకారం..కూకట్‌పల్లిలో నివాసం ఉండే ఓ మహిళకు ఇద్దరు కుమార్తెలు. వారికి ఉన్న భవనంలో ఖాళీగా

# ముగిసిన వన్‌వే ట్రాఫిక్ ట్రయల్స్..!

హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్, ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులో భాగంగా బంజారాహిల్స్, జూబ్లిహిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో జరుగుతున్న స్టీల్ ఫ్లైఓవర్, అండర్‌పాస్ నిర్మాణ పనుల దృష్ట్యా కేబీఆర్ పార్కు వద్ద ఆదివారం వన్‌వే ట్రాఫిక్ ట్రయల్ రన్ నిర్వహించారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 వరకు జరిగిన ఈ ట్రయల్స్‌న్రు నగరపోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.



# ముగిసిన వన్‌వే ట్రాఫిక్ ట్రయల్స్..!

హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్, ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల్లో భాగంగా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో జరుగుతున్న స్టీల్ ఫ్లైఓవర్, అండర్‌పాస్ నిర్మాణ పనుల దృష్ట్యా కేబీఆర్ పార్కు వద్ద ఆదివారం వన్‌వే ట్రాఫిక్ ట్రయల్ రన్ నిర్వహించారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 వరకు జరిగిన ఈ ట్రయల్స్‌ను నగరపోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్‌తో కలిసి కేబీఆర్ మెయిన్‌గేట్ నుంచి బసవతారకం ఆసుపత్రి, అగ్రసేన్ జంక్షన్, ఫిలింనగర్, రోడ్ నంబర్ 45 మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు ఉన్న ప్రధానకూడళ్లను సందర్శించిన సీపీ అక్కడ వాహనాల రాకపోకలను పర్యవేక్షించారు. భవిష్యత్‌లో నగరంలో పెరగనున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీపీ తెలిపారు. ఈ వన్‌వే ట్రాఫిక్ ట్రయల్స్ ఆదివారం ఒక్కరోజు మాత్రమే నిర్వహించామని, సోమవారం నుంచి ట్రాఫిక్ యథావిధిగా అనుమతిస్తామన్నారు. ట్రయల్ రన్ ద్వారా క్షేత్రస్థాయిలో గమనించిన అంశాలను, అవసరమైన మెరుగుదలను విశ్లేషించి త్వరలోనే జీహెచ్‌ఎంసీకి ఒక నివేదిక అందజేస్తామని సజ్జనార్ చెప్పారు. నివేదిక ఆధారంగా అవసరమైన మార్పులు చేసిన తర్వాత ప్రజలకు ముందస్తు సమాచారం అందించి మరోసారి వన్‌వే సిస్టం ట్రయల్స్‌ను నిర్వహిస్తామని సీపీ సజ్జనార్ చెప్పారు.

## ప్రేమ పేరుతో వంచన..

ఉండే మడిగెను కిరాయి ఇవ్వాలని నో బ్రోకర్ డాట్.కాం వెబ్‌సైట్‌లో పెట్టింది. దీన్ని గమనించిన ఏపీ, నెల్లూరు ప్రాంతానికి చెందిన షేక్ నవాజ్(28) తనకు మడిగె అద్దెకు కావాలని తీసుకున్నాడు. కొద్ది రోజుల తర్వాత ఇంటి ఓనర్ పెద్ద కూతురు (22)ను పరిచయం చేసుకొని ప్రేమిస్తున్నానంటూ నమ్మబలికాడు.. మీరు మా మతం కాదు.. నేనే ప్రేమించను అని ఆ యువతి చెప్పడంతో లేదు నేను కూడా మీ మతంలోకి మారాను అని సర్టిఫికెట్‌లు కూడా చూపించాడు. ఓ రోజు బేగంపేట్ ప్రకాశ్‌నగర్‌లో ఓ ఫ్లాట్‌ను అద్దెకు తీసుకున్నాను..వచ్చి చూడాలని చెప్పగా ఆమె వెళ్లింది . అక్కడ ఆమెకు కూల్ డ్రింక్‌లో మత్తు మందు ఇచ్చి సృహ కోల్పోయాక తన స్నేహితులతో కలిసి లైంగికదాడికి పాల్పడ్డాడు. అంతకు ముందు మొయినాబాద్‌లో కూడా ఓ గదిలో కూడా స్నేహితులతో కలిసి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆ సమయంలో యువతిని బెదిరించి ఎవరికైన చెబితే కుటుంబ సభ్యులను చంపేస్తానని బెదిరించాడు. అటుపై ప్రేమతో పెళ్లి చేసుకోవాలనే నేను ఇవన్నీ చేశాను.. అని నమ్మించి గత యేడాది 28న కూకట్‌పల్లిలో వివాహం చేసుకున్నాడు. అటుపై మొదటి రాత్రి కూడా ఇదే మాదిరిగా మత్తు మందు ఇచ్చి స్నేహితులతో కలిసి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ క్రమం లో సదరు యువతి నుంచి లక్షలాది రూపాయలు, బంగారం కూడా వాడుకున్నట్లు తెలిసింది. ఈ యేడాది జనవరి నుంచి నవాజ్ కనిపించకుండా పోయాడు. దీంతో ఆ యువతి నవాజ్ కోసం తెలుసుకునే క్రమంలో అతనికి గతంలో మూడుసార్లు పెళ్లిళ్లు అయ్యాయని తెలిసింది. దీంతో బాధిత యువతి కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో అక్కడ జీరో ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి.. అంతకుముందు బేగంపేట్ ప్రకాశ్‌నగర్‌లో ఆ యువతిపై లైంగిక దాడికి పాల్పడటంతో కేసును బేగంపేట్ పోలీసులకు బదిలీ చేశారు. పోలీసులు నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.



## బడంగ్పేట్ సర్కిల్లో జరిగిన అవినీతిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేయాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడంగ్పేట్ కార్పొరేషన్ జిహెచ్ఎంసిలో విలీనం చేసి జెడ్ సి, డి సి, అధికారుల ఆధ్వర్యంలో పాలనలో బడంగ్పేట్ డిప్యూటీ కమిషనర్ తో పాటు పదిమంది అధికారులను పెద్ద ఎత్తున నిధుల దుర్వినియోగం చేసి, అవినీతి కార్యక్రమాలు చేశారంటూ అధికారులను సస్పెండ్ చేయడంపై బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల పాలకవర్గం చేసిన కార్యక్రమాలపై విచారణ చేయాలంటూ కాంగ్రెస్ బిజెపి ల డిమాండ్ ను బిఆర్ఎస్ పార్టీ తరపున మేము స్వాగతిస్తూనామని ఎవరు అవినీతి చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, గతంలో మేయర్గా, డిప్యూటీ మేయర్గ పనిచేసిన నాయకులు, గత పాలకవర్గ సభ్యులను కూర్చోబెట్టుకొని విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి స్పందిస్తారేమో అని అనుకున్నాము కానీ వారు ఎందుకు స్పందించడం లేదని, అదేవిధంగా గతంలో కార్పొరేటర్లుగా పనిచేసిన కాంగ్రెస్ పార్టీ మరియు బిజెపి నాయకులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తూ, గత రెండు రోజులుగా స్పందిస్తారేమోనని మేము ఎదురు చూడడం జరిగిందని, కానీ ఎవరు కూడా స్పందించలేదు, ఇందుకుగాను బిఆర్ఎస్ పార్టీ తరపున మేము డిమాండ్ చేయడం జరుగుతుందని, ఈ అవినీతి కార్యక్రమాల్లో ఎవరు ఉన్న జ్యూడిషల్ ఎంక్వయిరీ వేసి నిగ్గు తేల్చాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రజానాట్యమండలి తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభ హైదరాబాద్ రవీంద్రభారతిలో ఈనెల 15, 16,17 తేదీలలో జరగబోతుందని ఈ మహాసభను కళాకారులు జయప్రదం చేయాలని సీనియర్ నాయకులు ఏఎస్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం బోడెపూడి విజ్ఞాన కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు నామ లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ఏ ఎస్ కుమార్ జిల్లా కార్యదర్శి వేముల సదానంద్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలు మరియు జానపద ఉత్సవాలు ఈనెల 15 ,16 ,17 తేదీలలో హైదరాబాద్ రవీంద్రభారతిలో జరగబోతున్నాయని ఈ మహాసభలు జయప్రదానికి కళాకారులు చేయూతనివ్వాలని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో జిల్లా నాయకులు మోటమర్రి జగన్మోహన్రావు, నందిగామ కృష్ణ నోముల పుల్లయ్య నరేందర్, షేక్ ఇమామ్, ఏ సనంద రావు, వంకాయల చరణ్, ఉపేందర్, భిక్షం, సత్యం, వెంకటేశ్వర్లు, వీరబాబు,రజిని, సువార్త, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు




## 'రవాణా' శాఖ ఖజానా గలగల

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2011 జనాభా లెక్కల ప్రకారం 5.52 లక్షల జనాభా ఉంది. దాదాపు 1.77 లక్షల ఇళ్లు ఉన్నాయి. వాహనాలు కూడా 1,57,625 వాహనాలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం వాహనాల సంఖ్య పెరుగుతూ వస్తుంది. ఈ సంవత్సరం ఎలక్ట్రానిక్ వాహనాలపై ప్రజలు ఆసక్తి పెరిగింది. జిల్లాలో ద్విచక్రవాహనాలు 109537, కార్లు 15259, స్కూల్ బస్సులు 169, రవాణా క్యాబ్‌లు 89, లగ్జరీ టూరిస్ట్ క్యాబ్‌లు 11, జీపులు 12, మోటార్ క్యాబ్‌లు 1371, ప్రైవేటు ఓమినీ బస్సులు 225, రోడ్ రోలర్‌లు 2, స్టేజీ క్యారియర్‌లు, మోపెడ్ అండ్ మోటారైజ్‌డ్ సైకిల్ 4959, త్రీవిలర్ గూడ్స్ వాహనాలు 1515, వ్యవసాయ ట్రాక్టర్‌లు 6020, కమర్షియల్ ట్రాక్టర్‌లు 4785, సరుకుల రవాణా వాహనాలు 3818, ప్రైవేటు క్రేన్‌లు 9, కన్‌స్ట్రక్షన్‌కు సంబంధించిన వాహనాలు 240, హార్వెస్టర్‌లు 670, అంబులెన్స్‌లు 45, ఆటోలు 3921లతో పాటు ఇతర వాహనాలు కూడా జిల్లాలో పెరిగాయి.

## మెట్రో టేకోవర్‌పై తర్జనభర్జనలు

రెండేండ్ల కాలంలో ఏ ఒక్క ప్రాజెక్టును చేపట్టని సర్కార్.. ప్రతిపాదించిన ప్రాజెక్టులను కూడా పరిపూర్ణం చేయడంలో నేలచూపులే చూస్తున్నది. హైదరాబాద్ మెట్రోను ఎల్‌అండ్‌టీ నుంచి 100 రోజుల్లో స్వాధీనం చేసుకుంటామని చెప్పి.. తీరా గడువు ముగియడంతో మరో నెల పొడిగించింది. నిధుల సర్దుబాటు చేసుకోలేక, స్పష్టమైన రూట్ మ్యాప్ లేక మెట్రో టేకోవర్ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగించింది. అట్టహాసంగా అసెంబ్లీలో తీర్మానాలు చేయడం తప్ప.. క్షేత్రస్థాయిలో నయా పైసా విధిల్చే పరిస్థితి లేకపోవడంతోే మెట్రో భవితవ్యం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారుతున్నది. మెట్రోను సొంతం చేసుకోవాలంటే ముందుగా ఎల్ అండ్ టీకి సుమారు రూ. 13వేల కోట్ల అప్పును బదిలీ చేసుకోవడంతోపాటు, మరో రూ. 2వేల కోట్ల ఈక్విటీని చెల్లించాల్సి ఉంటుంది. అంటే మొత్తంగా రూ. 15వేల కోట్ల భారం రాష్ట్ర ఖజానాపై పడనున్నది. ఈ మొత్తాన్ని ఎక్కడి నుంచి తీసుకువస్తారనే విషయాన్ని ఇప్పటికీ వరకు సర్కారు ప్రకటించలేదు. కేవలం అప్పుల కోసం జపాన్‌కు చెందిన ఆర్థిక సంస్థల వెంట పడుతూ కాలయాపన చేస్తున్నది. తక్కువ వడ్డీకి రుణం వస్తుందన్న ఆశతో జపాన్ ఆర్థిక సంస్థల కోసం కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నిస్తున్నది. కానీ అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుంచి రుణాలు తీసుకోవాలంటే ఎన్నో సంక్లిష్టమైన ప్రక్రియ ఉంటుందనే విషయాన్ని మరిచి.. తక్కువ వడ్డీ మాయలో పడి కాలం వెళ్లదీస్తున్నది. మార్చిలోపే పూర్తి చేస్తామని ప్రజలను ఎందుకు మభ్యపెడుతోందని మేధావులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ చేతకానితనం వల్ల మెట్రో ఫేజ్-2 విస్తరణ కూడా మూలన పడే ప్రమాదం ఉందని నగరవాసులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కార్పొరేట్ స్థాయిలో నడుస్తున్న మెట్రోను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంటే, అదీ ఆర్టీసీ లాగా నష్టాల ఊబిలోకి వెళ్తుందనే సందేహాలు ఉన్నాయి.

# ప్రజాస్వామ్యంపై దాడికి నిదర్శనం గజ్వేల్ ఘటన

**మాజీ సీఎం కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య**

**సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలం తోనే దాడులు**

**దోషులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి**

**-మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** అధికార దాహంతో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలకు తెలంగాణలో అడ్డు అదుపు లేకుండా పోయిందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గజ్వేల్‌లోని మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు కె. చంద్రశేఖర్ రావు క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ భవనం పేరుతో కేసీఆర్ క్యాంప్ కార్యాలయంలోకి చొరబడి, అక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను వేలాడదీసి దాడికి పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని జైపాల్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ ప్రజాస్వామ్యంపై జరిగిన దాడేనని, ఈ అప్రజాస్వామిక చర్యలను తీవ్రంగా పరిగణించాలని అన్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడి కార్యాలయానికే రక్షణ లేకపోతే, ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

**సీఎం ప్రోద్బలంతోనే దాడులు**

రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో వారి క్యాంప్ కార్యాలయాలపై వరుసగా జరుగుతున్న దాడులు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే జరుగుతున్నాయని జైపాల్ యాదవ్ ఆరోపించారు. వరుస దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనన్నారు.

**గాడి తప్పిన శాంతిభద్రతలు**

కేసీఆర్ పాలనలో శాంతిభద్రతలు పకడ్బందీగా అమలు కావడం వల్ల రాష్ట్రంలో ప్రజలు ధైర్యంగా ఉండేవారని ఆయన గుర్తుచేశారు. కానీ, నేటి కాంగ్రెస్ పాలనలో అసాంఘిక శక్తులు చెలరేగిపోతున్నాయని, రోజువారీ దాడులతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని విమర్శించారు. గజ్వేల్ ఘటనలో పాల్గొన్న వారిని తక్షణమే అరెస్టు చేసి, దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి, పార్టీ నాయకులు ఖలీల్, రామకృష్ణ, సైదులు, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ఘటన ముమ్మాటికీ ప్రజాస్వామ్యంపై దాడే!

**మాజీ సీఎం కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండించిన జైపాల్ యాదవ్**

**సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే దాడులు**

**దోషులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్**

అధికార దాహంతో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలకు తెలంగాణలో అడ్డు, అదుపు లేకుండా పోయిందని కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జైపాల్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గజ్వేల్‌లోని మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు కె. చంద్రశేఖర్ రావు క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**సామాన్యులకు రక్షణ ఏదీ?**

ప్రభుత్వ భవనం పేరుతో కేసీఆర్ క్యాంప్ కార్యాలయంలోకి చొరబడి, అక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను వేలాడదీసి దాడికి పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని జైపాల్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ ప్రజాస్వామ్యంపై జరిగిన దాడేనని, ఈ అప్రజాస్వామిక చర్యలను తీవ్రంగా పరిగణించాలని అన్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడి కార్యాలయానికే రక్షణ లేకపోతే, ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

**సీఎం ప్రోద్బలంతోనే దాడులు**

రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో వారి క్యాంప్ కార్యాలయాలపై వరుసగా జరుగుతున్న దాడులు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే జరుగుతున్నాయని జైపాల్ యాదవ్ ఆరోపించారు. వరుస దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనన్నారు.

**గాడి తప్పిన శాంతిభద్రతలు**

కేసీఆర్ పాలనలో శాంతిభద్రతలు పకడ్బందీగా అమలు కావడం వల్ల రాష్ట్రంలో ప్రజలు ధైర్యంగా ఉండేవారని ఆయన గుర్తుచేశారు. కానీ, నేటి కాంగ్రెస్ పాలనలో అసాంఘిక శక్తులు చెలరేగిపోతున్నాయని, రోజువారీ దాడులతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని విమర్శించారు. గజ్వేల్ ఘటనలో పాల్గొన్న వారిని తక్షణమే అరెస్టు చేసి, దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి, పార్టీ నాయకులు ఖలీల్, రామకృష్ణ, సైదులు, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.





# పొట్టి మరి వాగు వద్ద బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలి

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి**

**రాజపేట, ఏప్రిల్ 05(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం పొట్టి మరి వాగు దగ్గర బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో సందర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాజపేట నుంచి యాదగిరిగుట్ట వరకు వెళ్లే ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు అని రాజపేట మండలం మొత్తం వ్యవసాయ ఆధారిత ప్రాంతం కాబట్టి అన్ని చెరువులను నింపాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యమైన మెటీరియల్ వాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్, జలసాధన సమితి అధ్యక్షులు, ఎర్ర గోకుల జస్వంత్, పట్టణ అధ్యక్షులు బెడద వీరేశం, బిఆర్ఎస్ మండల సర్పంచుల పురం ప్రెసిడెంట్ పల్లె సంతోష్ గౌడ్, కుర్రారం సర్పంచ్ బొడ్డు భాస్కర్ బొంగుని ఉప్పలయ్య, కాకల ఉపేందర్, అంకతి సుదర్శన్, అంకతి వెంకటేశం, పాండవుల బిక్షపతి, అంకతి నరసయ్య, రఘునాథపురం గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు, ఎర్రగుంట కిషన్, కుందనపల్లి నర్సిహుశీలు , తుంగ అక్షయ్, మోత్కుపల్లి బాలకృష్ణ, బొద్దుల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

# జనప్రియ నగర్ ఫేజ్ 1లో ప్రజా సమస్యలపై బి ఆర్ ఎస్ పాదయాత్ర...

**హఫీజ్ పేట్ క్రైమ్ మిర్రర్ :** హాఫీజ్ పెట్ డివిజన్ జనప్రియ నగర్ ఫేజ్ 1 లో కాలనీ అసోసియేషన్ వారితో కలిసి ప్రజా సమస్యలపై హాఫీజ్పేట్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. కాలనీ అసోసియేషన్ వారు పలు సమస్యలపై లిఖితపూర్వకముగా నిమ్మల రామకృష్ణ గౌడ్ కి అందజేయడం జరిగింది..అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని కాలనీ అసోసియేషన్ వారికి నాయకులు చెప్పడం జరిగింది..ఈ కార్యక్రమంలో హాఫీజ్పేట్ డివిజన్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ తో పాటు సీనియర్ నాయకులు వాల హరీష్ రావు,మిద్దెల మల్లారెడ్డి, జమీర్, సాబర్ ,బాబుమోహన్ మల్లేష్, రాజు,మెహరాజ్,గౌతమ్, ఆకాష్ మరియూ కాలనీ అధ్యక్షులు జయసూర్య తో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.





## పిల్లల పోచమ్మ దేవాలయం పున:ప్రతిష్టపాన లో గౌరవ పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ....

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టలబేగంపెట్ లో గల శ్రీ పిల్లల పోచమ్మ దేవాలయం పున:ప్రతిష్టపాన కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీ ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన గౌరవ పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు, భక్తులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బాంధవుడు డాక్టర్ బాబు జగజీవన్ రామ్



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ఏప్రిల్ 5:** ప్రముఖ స్వతంత్ర సమరయోధులు దళిత బాంధవుడు సమతా వాది సంఘసంస్కర్త మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండలం రావి గూడెం గ్రామంలో వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నున్నా రవికుమార్ పాల్గొని ఈ సందర్భంగా వారిని స్మరిస్తూ వారికి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కొండా హర్ష, బీజేవైఎం మండల అధ్యక్షుడు తంగెళ్ల సతీష్ సీనియర్ నాయకులు కాలింగ్ వెంకటేశ్వర్లు పోతనబోయిన శేషగిరి గోపి సూరేపల్లి ప్రసాద్ ప్రసాదు మరికొందరు భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన సర్పంచ్ రమాదేవి

**మునుగోడు ఏప్రిల్ 05 క్రైమ్ మిర్రర్ :** మునుగోడు గ్రామపంచాయతీ లోని 9వ వార్డులో గ్రామపంచాయతీ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ వార్డు సభ్యులు పందుల రంజిత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా ఉన్న డ్రైనేజీ సమస్యను దశలవారీగా పరిష్కరిస్తున్నామని అన్నారు. అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని దీనికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. గ్రామస్తులు పాల్గొన్నారు.



## శ్రీ గాయత్రి మాతా దేవాలయాన్ని సందర్శించిన టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పార్వతల రాజేందర్

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ )** మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని చెల్కబావి వినాయక నగర్‌లో వెలసిన శ్రీ గాయత్రి మాతా దేవాలయాన్ని టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పార్వతల రాజేందర్ గారు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ప్రతినిధులు ఆయనను సాదరంగా ఆహ్వానించారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన జ్యోతి వెలిగించి, కొబ్బరికాయ కొట్టి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలు మరియు స్థానిక సమస్యలపై కమిటీ సభ్యులతో చర్చించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్వతల రాజేందర్ మాట్లాడుతూ, దేవాలయాలు ఆధ్యాత్మిక శక్తికి కేంద్రాలే కాకుండా సమాజ ఐక్యతకు ప్రతీకలని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు సంఘం నరేష్, ప్రధాన కార్యదర్శి ఉమ్మలు రామాంజ



నేయులు, కోశాధికారి వదునాలా రాజు, సలహాదారులు ఏముల శివ, కమిటీ సభ్యులు బండి చెన్నయ్య, సాయిలు, రావుల జంగయ్య, రాజంగారి ఆంజనేయులు, బి.రాజు, ఏముల రాజేష్, గౌతమ్, ధర్మేందర్, అశోక్, ఎం. బాలస్వామి, మురారి, ఉమ్మలు లోకేష్, నాగరాజు, నరసింహ, కడ్తాల్ నగేష్, రాకేష్, ఉమ్మలు విష్ణు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తంగడపల్లి లో ఘనంగా మహనీయులు బాబు జాగ్జీవన్ రామ్ జయంతి

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి చౌటుప్పల్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి లో మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు జయంతి కమిటీ అధ్యక్షుడు ఉదరీ వెంకటేష్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. జగ్జీవన్ రాం ఏప్రిల్ 5, 1908 జన్మించారు, పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడు. అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు. తాను చేసిన సేవలు స్మరించుకునారు. ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకయ్య ,4 వ వార్డు కౌన్సిలర్ ఉదరీ యాదయ్య, 15వ వార్డు కౌన్సిలర్ గడ్డం



ఇందిరా రాజారత్నం,మాజీ ఎంపీటీసీ గ్యార కిష్టయ్య, గౌరవ సలహాదారులు ఊదరి బాబురావు ఊదరి కిషోర్ బొజ్జ బుచ్చయ్య, దాసరి లింగస్వామి, ఉప్పలపల్లి లింగస్వామి, ఇప్ప వెంకటేష్, ఊదరి శ్రీనివాస్, ఎడ్ల లింగస్వామి, ఊదరి సురేష్, ఊదరి గణేశ్ , ఊదరి మహేశ్, జనగాం సురేశ్ ,ఊదరి సుభాష్, దాసరి వినయ్, దాసరి సాయితేజ, కొండగడప వివేక్ ,ఉదరీ ప్రకాశ్ ఉబ్బు పవన్ తదితరులు పాల్గొన్నారు

## నూతనంగా చేపట్టబోయే యు జీ డీ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టలబేగంపెట్ లో రూ.35 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే యు జీ డీ నిర్మాణం పనులకు ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో ఈ ఆదివారం గుట్టలబేగంపెట్ లో రూ.35 లక్షల రూపాయల తో నిర్మాణము పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి కి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. గుట్టల బేగంపేట్ కాలనీలో గల ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని, నిత్యం పొంగుతుండటం వలన కాలనీ వాసులు ,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని వాటిని దృష్టిలో పెట్టుకొని ఈ రోజు యు జీ డీ పైప్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని, అదేవిధంగా ప్రతి కాలనీలలో స్వచ్ఛమైన మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం చేపట్టడం ద్వారా కాలనీ వాసులకు ప్రజలకు, స్వచ్చైమన మంచి నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని పీ ఏ సీ చైర్మన్ గాంధీ అన్నారు. యూ జీ డీ మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, ఉగడ్ పైప్ లైన్ వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పీ ఏ సీ చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది ,శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, అదేవిధంగా సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.





## బాబు జగ్జీవన్ రావు జయంతి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో బాబు జగ్జీవన్ రావు జయంతిని పురస్కరించుకొని పూలమాలలు వేసి నివాళులర్పించిన చిట్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటశీ వెంకటేశం ఉప సర్పంచ్ ఓర్సు సైదులు పంచాయతీ సెక్రెటరీ కంచర్ల గౌతంరెడ్డి వార్డు సభ్యులు కురు యాదయ్య జెల్ల ప్రశాంత్ ఏర్పుల మల్లేశ్వరి చేకూరి గణేష్ నీలకంఠం లింగస్వామి కందిమల్ల జోగి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ క్యాంపు కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**కడ్తాల్ మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కె సి ఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కడ్తాల్ మాజీ జడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అనేది ప్రభుత్వ ఆస్తి. అలాంటి కార్యాలయంపై దాడి చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులనే ధ్వంసంచేసినట్లేనని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి ఘటనలు చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరం అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలనుఅమలుచేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల దృష్టిని అసలు సమస్యల నుండి మల్లించేందుకు ఇలాంటి దాడులనుప్రోత్సహిస్తున్నట్లుగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి స్థాయి నాయకుడి క్యాంపు కార్యాలయంపైనే ఇలాంటి దాడులు జరుగుతున్న పరిస్థితుల్లో సాధారణ ప్రజలకు భద్రత ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి, దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు అలసత్వం ప్రదర్శించడం అత్యంత గర్హనీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ కోరారు.



# సివిల్ జడ్జిగా ఎంపికైన సుకన్యకు ఘన సన్మానం

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 05 (క్రైమ్ మిర్రర్) :** పట్టుదలతో శ్రమిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని నిరూపించిన కలువల సుకన్యకు స్థానిక ప్రతినిధులు ఘనంగా సన్మానం చేశారు. ఇటీవల వెలువడిన జూనియర్ సివిల్ జడ్జి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి న్యాయమూర్తిగా ఎంపికైన సుకన్యను ఆదివారం ఆమె నివాసంలో 13వ వార్డు రాంనగర్ ప్రతినిధులు గౌరవించారు. కౌన్సిలర్ జక్కినబోయిన మంజుల కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ఆమెను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మంజుల కుమార్ మాట్లాడుతూ ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన సుకన్య, తన కృషితో న్యాయమూర్తిగా ఎంపికవ్వడం రాంనగర్ ప్రాంతానికే కాకుండా మంచిర్యాల జిల్లాకే గర్వకారణమని కొనియాడారు. విద్యార్థినులు ఆమెను ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాల దిశగా అడుగులు వేయాలని సూచించారు. అనంతరం సుకన్య తల్లిదండ్రులను కూడా నాయకులు ప్రత్యేకంగా గౌరవించారు. ఈ సన్మాన వేడుకలో



క్యాతనపల్లి మాజీ సర్పంచ్ జాడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆసాల రాజన్న, ప్రభాకర్, కంది మహేందర్, పినుమల్ల శివ ప్రసాద్ పాల్గొన్నారు. వీరితో పాటు మహిళా నాయకురాళ్ళు మిట్టపల్లి మరియమ్మ, రాచర్ల రోజా, కలువల లక్ష్మీ, కలువల పద్మ, శ్రీదేవి మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సుకన్యకు అభినందనలు తెలియజేశారు.

# సామాజిక న్యాయానికి ప్రతీక బాబు జగ్జీవన్ రామ్

**119వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా నాయకులు.**

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ఏప్రిల్ 5:** భారతదేశంలో సామాజిక సమానత్వం, న్యాయం కోసం నిరంతరం పోరాడిన మహానేత, మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయాల్లో అట్టడుగు వర్గాల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయుడని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం, అవకాశాల సమాన పంపిణీ కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు ఆదర్శమని తెలిపారు. ఆయన చూపిన మార్గం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టీఎన్జీవోస్ కేంద్ర సంఘ కార్యదర్శి జయపాల్,అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, శ్రీధర్ సింగ్, జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్, హరికృష్ణ కోణార్, బుస చంద్రశేఖర్, పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమళ్ళ శ్రీనివాసరావు, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, మున్సిపల్ ఫోరం అధ్యక్షులు సుధాకర్, టీఎన్జీవోస్ నాయకులు వీరన్న, శంకర్, ఈసీ మెంబర్ ఎన్. విజయ తదితరులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**రామకృష్ణాపూర్ ఏప్రిల్ 5 (క్రైమ్ మిర్రర్) :** భారత మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి, కమీషనర్ ఏ. మారుతి ప్రసాద్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ దేశాభివృద్ధికి, సామాజిక సమానత్వానికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరితతో పాటు పలువురు కౌన్సిల్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 2న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఆమనగల్లు లో వెల్దండ మండలానికి చెందిన కుప్పగండ్ల సీలింగ్ పట్టా భూములు, చెదురుపల్లి కారేజ్ ఖాతా భూముల గురించి మాట్లాడి రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంపట్ల ఆదివారం ఎమ్మెల్యే ను హైదరాబాదులో వారి స్వగృహం వద్ద సర్పంచుల సంఘం అధ్యక్షుడు భాగ్యమ్మ ఫుల్ సింగ్ ఆధ్వర్యంలో కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పర్వత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు చల్ల వెంకట్రెడ్డి, మరో మాజీ ఎంపీటీసీ తగుళ్ల రామచంద్రయ్య, వివిధ గిరిజన నాయకులు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

# అవినీతి అధికారుల వెనుక ఉన్న అసలైన నాయకుడి పేరు బయట పెట్టాలి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్‌పేట్ సర్కిల్-16లో బయటపడిన భారీ అవినీతి కుంభకోణంలో భాగంగా పదిమంది అధికారుల సస్పెన్షన్ జరగడం ఈ వ్యవహారం ఎంత తీవ్రంగా ఉందో అంతే ఈ అవినీతి వెనుక ఒక ప్రభావశీల రాజకీయ నాయకుడు ఉండి, అధికారులను బెదిరిస్తూ, తప్పుదోవ పట్టిస్తూ బడంగ్‌పేట్ ప్రజల కష్టార్జిత ధనాన్ని దోచుకున్నాడనే ఆరోపణలు మరింత కలవరపెడుతున్నాయని బిజెపి నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో బడంగ్‌పేట్ భారతీయ జనతా పార్టీ 61వ డివిజన్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమంతో ప్లకార్డులు పట్టుకుని సరస్వతి వెంటనే నోరు విప్పాలి, సస్పెండ్ అయిన అధికారులు నిజాలు బయటపెట్టాలి, అసలు సూత్రధారుల పేర్లు వెల్లడించాలి అంటూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో ఒక అవినీతి రాజకీయ నాయకుడు అధికారులను బ్లాక్‌మెయిల్ చేస్తూ, వారిని అడ్డంగా ఉపయోగించుకుని ప్రజల సొమ్మును దోచుకున్నాడని తీవ్ర ఆరోపణలు చేస్తూ, ఆ నాయకుడి పేరు వెంటనే బయట పెట్టాలని సస్పెండ్ అయిన అధికారులు మరియు డీసీ సరస్వతి ని బీజేపీ డిమాండ్ చేసింది. ఈ అంశంపై బీజేపీ నాయకులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఘాటుగా స్పందిస్తూ, ఇది చిన్న విషయం కాదు ప్రజల డబ్బును కొల్లగొట్టిన దోపిడీలో ఉన్న పెద్దలెవ్వరైనా బయటకు రావాల్సిందే, నిజాలు దాచిపెట్టే ప్రయత్నాలు చేస్తే బీజేపీ మరింత పోరాడుతుందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు మా పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నడికుడి యాదగిరి, జగదీశ్వర్ రాజు, దేశపాక జగన్, సైదులు, రాహుల్, కిషన్, నరేష్, సురేష్, బాపనయ్య, రోహిత్ రెడ్డి, రాజ్ కుమార్, సాహిల్, పద్మజ, మల్లేష్, సతీష్, భరత్, రామాచారి, మురళీధర్ రెడ్డి, యాదిరెడ్డి, శ్రీనివాస్ చారి, శ్రీకాంత్ గౌడ్, నవీన్, యశ్వంత్, నరసింహ, శివ తదితరులు పాల్గొన్నారు.



## వలిగొండలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, భారతదేశ మాజీ ఉప ప్రధాని సామాజిక ఉద్యమాల నాయకులు బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాసుల వెంకన్న,బిఆర్ఎస్ మండల నాయకులు గంధమల్ల బ్రహ్మయ్య, పట్టణ నాయకులు పోలేపాక సత్యనారాయణ, సిపిఎం పట్టణ నాయకులు నానాచర్ల రమేష్,కొండూరు సత్తయ్య,బీసీ సంఘం పట్టణ నాయకులు బత్తిని బిక్షపతి, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నాయకులు పల్లెర్ల నరసింహ,బట్టు నరేష్,సూరారం మధు,పల్లెర్ల నరేష్, పోలేపాక నరసింహ,దండ మల్లికార్జున్, తిరుపతయ్య,బర్రె గణేష్,పోలేపల్లి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల లోని మహనీయుల సెంటర్లో బాబు జగ్జీవన్ రామ్ మాజీ ఉప ప్రధాని జయంతి నీ పోకల దేవదాస్ మహనీయుల విగ్రహాల వ్యవస్థాపకులు ఆధ్వర్యంలో పందిరి గీత రమేష్ మున్సిపల్ చైర్మన్ చిట్యాల మరియు గుండెబోయిన సైదులు, దేశపాక రాజేష్, కుక్కల మోహన్, కోనేటి ఎల్లయ్య, గాలి లింగయ్య, గంగారం గణేష్, మేడిశెట్టి ఉమాశంకర్, రంగా వెంకన్న, ఎస్కే ఇబ్రహీం, చేపూరి మధు, దాసరి నరసింహ, కోనేటి కృష్ణ, జయారపు శివ, గుండాల సత్తయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది

## మునుగోడులో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

మునుగోడు ఏప్రిల్ 05 క్రైమ్ మిర్రర్ : మునుగోడు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా మాట్లాడారు.. స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని, ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలను సాధించాలని కోరారు. వార్డు మెంబర్లు యసరాని దినేష్,పందుల గంగాధర్, గ్రామ ప్రజలు పందుల లింగస్వామి, నారగోని జగన్, బిమనపల్లి కిరణ్,గ్రామ పంచాయతీ సిబ్బంది పెరుమాళ్ళ రాజీవ్,అనిల్ రెడ్డి పాల్గొన్నారు..

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**నేలకొండపల్లి లో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ(ఎం) మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు వంగూరు ఆనందరావు మాదిగ, టిఆర్ఎస్ జిల్లా నాయకులు కాసాని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి పొట్టి శ్రీరాములు సెంటర్లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని వివిధ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మాదాసు వెంకన్న మాదిగ అధ్యక్షత జరిగిన సభలో వారు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 1908లో ఏప్రిల్ 5 న బీహార్ రాష్ట్రంలోని చాంద్వా గ్రామంలో చమర్ (మాదిగ) కులంలో పుట్టారన్నారు. చిన్ననాటి నుండి చదువుపై అత్యంత శ్రద్ధాసక్తులు ప్రదర్శిస్తూ ఉన్నతమైన చదువులు అభ్యసించారన్నారు. తాను పాఠశాలలో చదువుతున్న సమయంలోనే కుల వివక్షత పాటిస్తున్న వారికి వ్యతిరేకంగా విద్యార్థులందరినీ కూడగట్టి ఉద్యమించారన్నారు. దేశ స్వాతంత్రం కోసం గాంధీజీ ఇచ్చిన పిలుపుమేరకు చదువులను అర్ధాంతరంగా ముగించి చిన్న వయసులోనే స్వాతంత్ర ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారన్నారు. గాంధీజీ, బాబు రాజేంద్రప్రసాద్, నెహ్రూజీ, పటేల్తో పాటు అనేకసార్లు జైలు జీవితం గడిపారన్నారు. దేశ స్వాతంత్రోద్యమంలో నాయకుల మధ్య అభిప్రాయ బేధాలు వచ్చిన సందర్భంలో సమయస్ఫూర్తిగా వ్యవహరించి వారందరిని ఐక్యంగా ముందుకు నడిపించారన్నారు. దేశ రైల్వే, రక్షణ, తంతి తపాలా వ్యవసాయ, విదేశాంగ శాఖలకు మంత్రిగా పని చేసి ప్రజల మన్ననలను పొందారన్నారు. ఆహార సంక్షోభం ఏర్పడిన సమయంలో గోధుమ విప్లవం ద్వారా గోధుమ ఉత్పత్తిని పెంచి స్వర్ణ యుగాన్ని సృష్టించిన ఘనత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కే దక్కిందని ప్రముఖ శాస్త్రవేత్త స్వామినాథన్ అన్నారని గుర్తు చేశారు. ప్రముఖ కమ్యూనిస్టు పార్టీ (కార్మిక నాయకుడు) నేత బీటీ రణదీవే జగ్జీవన్ రామ్ రాసిన పుస్తకంపై సమీక్షించి అత్యధిక కాలం అధికారంలో దళిత నాయకుడిగా కొనసాగిన బాబు జగ్జీవన్ రామ్ అనుభవాలు, అభిప్రాయం ప్రత్యేకంగా పరిశీలన అవుతాయని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగిడికత్తుల ఈదయ్య మాదిగ, మాల మహానాడు మండల నాయకులు గంజికుంట్ల క్రీస్తుదాసు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు తొళ్ల సురేష్ మాదిగ, టిడిపి మండల నాయకులు ఎస్.కె నాగుల్ మీరా, ముదిరాజ్ సంఘం నాయకులు మామిడి వీరభద్రం, కైలాసపు నాగేశ్వరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు గుండెపొంగు శ్రీకాంత్ మాదిగ, పగడికత్తుల సైదులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డులను విధులకు తీసుకోవాలి

**సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్**

**మందమర్రి టౌన్ ఏప్రిల్ 04 క్రైమ్ మిర్రర్:** టెండర్ పేరుతో కార్మికుల కుటుంబాలను రోడ్డుపాలు చేస్తామంటే సహించేది లేదనీ కొత్త టెండర్ పిలిచి, కార్మికులకు డ్యూటీలను కల్పించాలని ఆందోళన పోరాటాలకు పిలుపునిస్తున్నామనీ శనివారం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఎస్ అండ్ పిసి ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు సంబంధించిన టెండర్ గడువు ముగిసి నెల రోజులు గడిచిపోతున్న,నేటికీ కొత్త టెండర్ పిలవకపోవడంతో దాని పైనే ఆధారపడిన దాదాపు 213 కుటుంబాలు ఒక్కసారిగా రోడ్డున పడ్డాయి అన్నారు. దీనిపై అధికారులను పలుమార్లు కలిసిన రేపు,మాపు అంటూ కాలయాపన చేస్తూ కార్మికులను ఆశ పెట్టడమే తప్ప,కార్మికులకు న్యాయం చేసే పద్ధతిలో అధికారులు వ్యవహరించడం లేదని తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో ఉపాధి పొందే కార్మికుల విషయంలో నిర్లక్ష్యమే ప్రధాన కారణమా? లేకుంటే వారిని తొలగించేందుకే ఈ జాప్యం చేస్తున్నారా అనేది కార్మికుల్లో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయనారు.గత నెల రోజులుగా ఉపాధి లేక కార్మికులు ఆర్థికంగా,మానసికంగా



ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా ఏరియా జిఎందీనిపై స్పందించి, కొత్త టెండర్ పిలిచి, కార్మికులందరినీ వెంటనే విధిలోకి తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా కోరుకుంటున్నాం పేర్కొన్నారు.కొత్త టెండర్ పిలిచి, కార్మికులందరిని విధిలోకి తీసుకోవాలని ఆరవ తేదీ సోమవారం నుండి నిరసన, ఆందోళనలకు సైతం పిలుపునివ్వడం జరిగిందన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# గోదావరి జలాల సాధనకై నిర్వహిస్తున్న సదస్సును జయప్రదం చేయండి

**- కొండమడుగు నర్సింహ పిలుపు**

**భూదాన్ పోచంపల్లి,ఏప్రిల్ 04(క్రైమ్ మిర్రర్):** మూసీ విషపు నీళ్లకు బదులుగా గోదావరి జలాలు అందించాలని కోరుతూ ఈనెల 6 తేదీ సోమవారం రోజు ఉదయం 10 గంటలకు పోచంపల్లి పట్టణంలోని జి.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న జిల్లా సదస్సులో రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని మూసీ ప్రక్షాళన - గోదావరి జలాల పోరాట వేదిక జిల్లా కో- కన్వీనర్ కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. శనివారం పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయపల్లి గ్రామంలో ఈనెల 6, 7 తేదీలలో పోచంపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న తెలంగాణ రైతు సంఘం భువనగిరి జిల్లా 3వ మహాసభల సందర్భంగా 6 వ తేదీన పోచంపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న " మూసీ ప్రక్షాళన - గోదావరి జలాల సాధన " సదస్సును జయప్రదం చేయాలని నిర్వహిస్తున్న ఆటో ప్రచార జాతను ప్రారంభించిన అనంతరం నర్సింహ పాల్గొని మాట్లాడుతూ మూసీ విషపు జలాలతో పోచంపల్లి ప్రాంతం రానున్న కాలంలో ఎడారిగా మారే ప్రమాదం ఉందని ఆవేదన వెలిబుచ్చారు. పాలకులు మారిన మూసీ ప్రాంత ప్రజల బతుకులు మాత్రం మారలేదని అన్నారు. అధికారం కోసం హడావుడి చేసి మాయ మాటలు చెప్పి మూసీని ప్రక్షాళన చేస్తామని, పరిశ్రమల నుండి వెదజల్లుతున్న విషపు కాలుష్యాన్ని అరికడతామని చెప్పి ఓట్లు దండుకొని గెలిచిన తర్వాత పట్టించుకునే నాధుడే లేడని విమర్శించారు. మూసీ విషపు జలాలతో రైతులు, వ్యవసాయ, కూలీలు, వృత్తిదారులు పడుతున్న బాధలు అంతా ఇంత కాదని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ తమ ప్రాణాలను



అరిచేతుల చేతిలో పెట్టుకొని బిక్కు బిక్కున జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. మూసీ ప్రాంత ప్రజలకు విషపు నీళ్ల వల్ల చర్మవ్యాధులు, క్యాన్సర్ కారకాలు, కిడ్నీ పెయిన్స్, మోకాళ్ల నొప్పులు, జుట్టు ఊడిపోవడం లాంటి అనేక రకాల జబ్బులకు గురవుతున్నారని తెలిపారు. మూసీ విషపు నీళ్లకు బదులుగా గోదావరి జలాలు ఈ ప్రాంతానికి అందించినప్పుడే అన్ని సమస్యలు పరిష్కారం మౌతాయని అన్నారు. గోదావరి జలాల సాధన కోసం సోమవారం నిర్వహిస్తున్న సదస్సులో అన్ని వర్గాల ప్రజలు రాజకీయాలకతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలి నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి , జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్ర రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, రైతు సంఘం పట్టణ నాయకులు బుగ్గ లక్ష్మయ్య, గ్రామ రైతు సంఘం నాయకులు భాత్క బిక్షపతి, పగిళ్ల గంగారెడ్డి, చుక్క జంగయ్య, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా ప్రజా సేవలు కొనసాగిస్తాను : ఓర్సు స్వామి కుమార్



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఓర్సు స్వామికుమార్ కాంగ్రెస్ పార్టీ నుండి బయటికి వచ్చి తన సొంత ఎజెండాతో ప్రజాసేవను కొనసాగిస్తానని ఓర్సు స్వామికుమార్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన నేను పార్టీలకతీతంగా ప్రజాసేవలో కొనసాగాలనుకున్నానని ఇది నా సొంత నిర్ణయమని ఇందులో ఎలాంటి ఒత్తిడి లేదని భవిష్యత్తులో ఎన్జీవో స్వచ్ఛంద సేవా ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని అంతేకాకుండా ఆపదలో ఉన్న ప్రజానీకానికి తన సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని ఓర్సు స్వామి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సాయి మందిరం నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షులుగా గౌరిశెట్టి అశోక్**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిర కమిటీని ఆదివారం ఎన్నుకోవడంజరిగింది. గౌరవ అధ్యక్షులుగా మత్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు సోమనబోయిన సతీష్, గౌరవసలహాదారులుగా డాక్టర్ దశరథ, దంతురు సత్తయ్య, అధ్యక్షులుగా గౌరిశెట్టి అశోక్,ఉపాధ్యక్షులు బోళ్ల రామచంద్రయ్య,పోకల రమేష్,ప్రధాన కార్యదర్శిగా పంజాల రమేష్,సహాయ కార్యదర్శిగా కోవాకుల సాయి,గజ్జల అమరేందర్,రేగురి అమరేందర్,ప్రచార కార్యదర్శులుగా కూర నరసింహ,సుంకోజు ఆంజనేయులు, కోశాధికారి చీకటిమల వెంకటేశ్వర్లు,కార్యవర్గ సభ్యులు బుంగమట్ల ఆనంద్,మురారి శెట్టి కృష్ణమూర్తి,నువ్వుల శ్రీనివాస్,బోడ కుమారస్వామి,రచ్చా లక్ష్మీనారాయణ, బచ్చు శ్రీనివాస్, చింతల ప్రశాంత్, శ్రీలోజుశ్రీరాములు,బుంగమట్ల కిష్టయ్య,తాళ్ల శ్రీనివాస్,కమిటీ సభ్యులుగాఎన్నుకోవడం జరిగినది.

## గొప్ప సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

**-చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్**



**చౌటుప్పల్, ఏప్రిల్ 05,క్రైమ్ మిర్రర్:** స్వతంత్ర సమరయోధులు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని చౌటుప్పల్ పుర చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. ఆదివారం పురపాలక కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ భారతావనికి విశేష సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పురపాలక సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** భారత మాజీ ఉప ప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను జిల్లెలగూడ పరిధిలో ఘనంగా నిర్వహించారు. కమల నగర్ కాలనీ 60వ డివిజన్ లోని మహనీయుల విగ్రహాల వద్ద బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన పడిన తపనను స్థానిక నేతలు స్మరించుకున్నారు. జిల్లెలగూడ పరిధిలోని కమల నగర్ కాలనీ మరియు దాసరి నారాయణ రావు కాలనీ రోడ్డు వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో ఈస్టర్ ఆరాధనలు

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ఇప్పాయిపల్లి గ్రామంలోని ఎల్ షాద్దాయ్ ప్రార్ధన మందిరంలో ఆదివారం ఈస్టర్ పండుగను భక్తి శ్రద్ధలతో ఆరాధనలతో జరుపుకోవడం జరిగింది. దేవుని మందిరంలో పాస్టర్ జి డానియల్ రాజ్ ఏసుప్రభు యొక్క పునరుద్ధానం అంటే ఆయన చనిపోయి మూడవదినంన లేచాడని, దానినే ఈస్టర్ పండుగ అని వారు తెలిపారు. ప్రపంచ దేశాలలో యొక్క ఈస్టర్ పండుగను మనిషిగా పుట్టిన ప్రతి ఒక్కరు ఏసుప్రభును ఆరాధిస్తూ ఆయన యొక్క పునరుద్ధ దినమును గుర్తుచేసుకొని ప్రార్థనలు ఆరాధనలు చేస్తారని ఆయన తెలిపారు. అనంతరం భక్తులకు ప్రేమా విందు అంటే సంపక్తి భోజనాలు భక్తులందరూ కలిసి చేశారు. ఇట్టి ఆరాధనలో



కుల్కచర్ల మండలంలోని ముజాహిద్పూర్ అంతారం సాల్వీర్ ఇప్పాయిపల్లి ఏసుక్రీస్తు భక్తులందరూ పాల్గొని దేవుని మందిరంలో ఆరాధనలో ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసుక్రీస్తు భక్తులు వివిధ గ్రామాల ప్రజలు ఎల్ షాద్దాయ్ ప్రార్ధన మందిరం సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి నోరు విప్పితే...అవినీతి తిమింగలాలు బయటకు వస్తారు..!

**ప్రజల సొమ్మును అక్రమంగా దోచుకున్న బడా నాయకులెవరు....?**

**అవినీతికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించే వరకు పోరాటం ఆగదు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి**

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** బడంగ్‌పేట్ సర్కిల్-16లో బయటపడిన భారీ అవినీతి కుంభకోణంలో భాగంగా పదిమంది అధికారుల సస్పెన్షన్ జరగడం ఈ వ్యవహారం ఎంత తీవ్రంగా ఉందో స్పష్టం చేస్తోంది. అయితే ఈ అవినీతి వెనుక ఒక ప్రభావశీల రాజకీయ నాయకుడు ఉండి, అధికారులను బెదిరిస్తూ, తప్పుదోవ పట్టిస్తూ బడంగ్‌పేట్ ప్రజల కష్టార్జిత ధనాన్ని దోచుకున్నాడనే ఆరోపణలు మరింత కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం బడంగ్‌పేట్ భారతీయ జనతా పార్టీ 61వ డివిజన్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం ఘాటుగా నిర్వహించబడింది. ప్లకార్డులు పట్టుకుని "సరస్వతి గారు వెంటనే నోరు విప్పాలి", "సస్పెండ్ అయిన అధికారులు నిజాలు బయటపెట్టాలి",అసలు సూత్రధారుల పేర్లు వెల్లడించాలి" అంటూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో ఒక అవినీతి రాజకీయ నాయకుడు



అధికారులను బ్లాక్‌మెయిల్ చేస్తూ, వారిని అడ్డంగా ఉపయోగించుకుని ప్రజల సొమ్మును దోచుకున్నాడని తీవ్ర ఆరోపణలు చేస్తూ ఆ నాయకుడి పేరు వెంటనే బయట పెట్టాలని సస్పెండ్ అయిన అధికారులు మరియు డీసీ సరస్వతిని బీజేపీ డిమాండ్ చేసింది. ఈ అంశంపై బీజేపీ నాయకులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఘాటుగా స్పందిస్తూ..ఇది చిన్న విషయం కాదు ప్రజల డబ్బును కొల్లగొట్టిన దోపిడీ. ఇందులో ఉన్న పెద్దలెవ్వరైనా బయటకు రావాల్సిందే. నిజాలు దాచిపెట్టే ప్రయత్నాలు చేస్తే బీజేపీ మరింత పోరాడుతుంది.బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు మా పోరాటం ఆగదు అని హెచ్చరించారు.

# ఎమ్మెల్యేగా మీ బాధ్యతలు మరిచారా

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న సబితా ఇంద్రారెడ్డి ఒక ఎమ్మెల్యేగా ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని వసతులు పొందుతున్న మీరు నియోజకవర్గ ప్రజలకు కావాల్సిన సదుపాయాలపై దృష్టి సారించడం లేదని, ఇక్కడ నెలకొన్న సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో ఎందుకు ప్రశ్నించడం లేదని ప్రశ్నించిన ఎఐసిసి విచార విభాగం కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి. ఇప్పటికైనా మహేశ్వరం నియోజకవర్గంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో విపరీతంగా దోమలు పెరిగిపోయావని ఇవే కాకుండా ఇతర సమస్యలను కూడా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా ఒక ఎమ్మెల్యేగా మీరు బాధ్యతలు తీసుకోవాలని రాఘవేందర్ రెడ్డి తెలిపారు.






# ఘనంగా మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రావు జయంతి ఉత్సవాలు

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** భారత మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు పరిగి నియోజకవర్గంలోని పరిగి పట్టణం, కుల్కచర్ల చౌడపూర్ అలాగే ఇప్పాయిపల్లి గ్రామాలలో బాబు జగ్జీవన్ రావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఈ దేశానికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలు మరువలేనివని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల సర్పంచ్ వారువాళ్ళ అంజిలయ్య ఇప్పాయిపల్లి సర్పంచ్ ఎర్రం పోటి మల్లేష్ అలాగే చౌడపూర్ మండలంలోని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ బియ్యాన్ని అమ్మిన కొన్న వారిపై చర్యలు తీసుకుంటాం

**కుల్కచర్ల ఎస్సై వి రమేష్ కుమార్**

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని ఎవరైనా అమ్మిన కొన్న వాటి వారిపై చర్యలు తీసుకుంటామని కుల్కచర్ల ఎస్సై వి రమేష్ కుమార్ సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ముగుదా రవితేజ ఎలాంటి అనుమతులు లేకుండా తన దగ్గర ఉన్న పిడిఎస్ రైస్ 31 బ్యాగులను, అలాగే అంగడి ప్రదీప్ రాజయ్య కుల్కచర్ల వారి దగ్గర 38 బ్యాగుల పిడిఎస్ రైస్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మూడు నెలలు అంటే ఏప్రిల్ మే జూన్ ఒకేసారిగా రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు అందజేస్తున్నారు. అది ఆసరాగా చేసుకొని అక్రమార్కులు తక్కువ ధరకు లబ్ధిదారుల దగ్గర కొనుగోలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రేషన్ బియ్యం కట్టుబడిన రవితేజ అలాగే అంగడి ప్రదీప్ లపై కేసు నమోదు చేసి నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు స్థానిక ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు.

# గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**పీరంపల్లి గ్రామ సర్పంచ్ గడ్డం వెంకటయ్య**

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పీరంపల్లి గ్రామ సర్పంచ్ గడ్డం వెంకటయ్య సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని పీరంపల్లి గ్రామపంచాయతీలోని నాలుగో వార్డ్ బీసీ కాలనీలో నూతనంగా త్రాగునీటి బోరు వేయించి ఆదివారం గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎట్టి పరిస్థితుల్లో తాగునీరు ఎద్దడి లేకుండా చూస్తానని, వేసవికాలంలో తాగునీరు సమస్య లేకుండా చేస్తానని ఆయన తెలిపారు. అందుకు గ్రామస్తులందరూ భాగస్వాములు కావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జి రమేష్ నక్క నరసింహులు, కల్లేపల్లి శ్రీను సి మొగులయ్య చింతకాయల శ్రీశైలం ఎస్.కె మక్బూల్ హనుమంతు చింతకాయల నరసింహులు మంగలి శ్రీను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

